నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం 08 జులై 2023

టెండర్ లేకుండా చెట్ల నరికివేతపై ఆగ్రహం

నవతెలంగాణ-కోటగిరి



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో టెండర్ లేకుండా అధికారపక్ష నాయకులు చెట్లు నరికివేసి ఆర్థికంగా ఆదాయం నష్టం చేశారని, పది రేట్లు విలువ వచ్చే చెట్లను నాలుగు రేట్లకే అమ్మారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ విషయమై ఆసుపత్రి సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు. 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అనుమతులు రావడంతో స్థానిక నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎంపీటీసీ మనోహర్, నాయకులు గంగాధర దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కామారెడ్డి

2023-24 విద్యాసంవత్సరానికి బెస్ట అవలెబుల్ స్కీం నందు డే స్కాలర్‌లో ఇంగ్లీషు మీడియం నందు ప్రవేశం కొరకు సీట్లు అందుబాటులో ఉన్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వెంకటేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.70 సీట్లు కలవని, 5వ తరగతిలో రెసిడెన్షియల్ ఇంగ్లీషు మీడియం నందు 72 సీట్లు కలవని ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలు ఈ నెల 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో పొందవచ్చని సూచించారు. 1వ తరగతిలో దరఖాస్తు చేసుకునే వారు 1-6-2017 నుంచి 31-5-2018 మధ్య జన్మించి ఉండాలని వివరించారు. బాల బాలికల తల్లిదండ్రులకు 2 లక్షల లోపు ఆదాయం, కులం సర్టిఫికెట్‌లను జత చేయాలని తెలిపారు. పూర్తి వివరాలకు కలెక్టర్ కార్యాలయం నందు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖా కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి
కాళేశ్వరం జలాలు

- స్పీకర్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి వేముల

నవతెలంగాణ-ముప్కాల్

శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకంలో భాగంగా కాళేశ్వరం జలాలు ఎస్సారెస్పీ వరద కాల్వ ద్వారా జిల్లాలోని ముప్కాల్ పంపుహౌస్‌కు గురువారం రోజు చేరుకోవడంతో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో రోడ్లు, భవనాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కాళేశ్వరం జలాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డితో కలిసి నిర్వహించారు. పూజ కార్యక్రమంలో మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, ఆర్టీసీచైర్మెన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఎంపీ సురేష్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ విఠల్ రావ్, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ పాల్గొన్నారు. కాళేశ్వరం (జల ప్రవేశం) నీటిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఆహ్వానించారు. వరద కాలువ నుంచి ప్రాజెక్టులోకి ఆ నీటిని ఎత్తిపోశారు. అనంతరం ముప్కాల్ పంపుహౌస్ వద్ద చేపట్టిన సభ వేదికపై మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. 300 కిలోమీటర్ల మేర రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని తరలించడం గొప్ప విషయం అన్నారు. ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అద్భుతమైన ఘట్టం అంటూ అభివర్ణించారు. 2001లో సీఎం కేసీఆర్ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వర్షాలతో సంబంధం లేకుండా రైతులకు నీటిని అందిస్తానని, ఆనాటి మాటను ఈ రోజున రైతుల కలను నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. కాళేశ్వరంలో రూ.90వేల కోట్లతో పనులు పూర్తి చేస్తే, రూ.లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపించడం సిగ్గుచేటన్నారు. రైతులకు అండగా ఉంటూ అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వేళా మింగుడుపడని ప్రతిపక్షాల నాయకులు అటు రాష్ట్ర ప్రభుత్వంపై, ఇటు సీఎం కేసీఆర్‌పై నిందలు వేయడం సరైంది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న రైతు పథకాలపై మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడుతో పాటు యావత్తు దేశ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మరోమారు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో జిల్లా, మండల అధికార పార్టీ నేతలు, బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘం నాయకులు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అధికారులు, జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదు

- పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు
- ప్రభుత్వం బెదిరింపులతో సమ్మె ఆగదు
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-రెంజల్/కోటగిరి

కార్మికుల పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదని, వెంటనే పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల వేతనాల పెంపు, పర్మినెంట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మె శుక్రవారం రెండవ రోజు కొనసాగింది. సమ్మెలో పాల్గొన్న కార్మికులకు రమేష్‌బాబు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30శాతం గ్రామపంచాయతీలు ఉత్తమ గ్రామ పంచాయతీలుగా మారడానికి పారిశుధ్య కార్మికులే ప్రధాన కారణమని అన్నారు. వారి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం శోచనీయమన్నారు. గ్రామాలలో పారిశుధ్యం, తాగునీటి సమస్య విద్యుత్ దీపాల ఏర్పాటు చేస్తున్న కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి సరైంది కాదని ఆయన పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈలోపు జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులకు రూ.15,600 వెంటనే చెల్లించాలని, కార్మికులను పర్మినెంట్ చేసి నేరుగా ప్రభుత్వం బడ్జెట్‌ను విడుదల చేయాలని ఆయన అన్నారు. కార్మికులకు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా కనీస వేతనాలను ఇవ్వకుండా, ఉద్యోగ భద్రతను కల్పించకుండా అరకొర వసతులతో, మల్టీ పర్పస్ విధానం పేరుతో కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. వారి సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు పసియుద్దీన్, ఉపాధ్యక్షులు సాయిలు, నాయకులు బి.పోశెట్టి, సాయిలు, మహేష్, శంకర్, ఎస్.కె అహ్మద్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి : కోటగిరి, రుద్రూర్, ఎడపల్లి మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా సమ్మె శిబిరాలను సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం బెదిరింపులతో సమ్మె ఆగదని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చట్టబద్ధమైందని, ఈ సమ్మెను ప్రభుత్వ అధికారులు ఆపాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నారని, ఇది సరైనది కాదని అన్నారు. అదిరింపులకు, బెదిరింపులకు కార్మికులు భయపడరని, సమ్మె ఆగదని అన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు పక్కకు పోయేస్థితికి ప్రభుత్వం తీసుకు వచ్చిందని, కార్మికులు అనేక సంవత్సరాల తరబడి పోరాడుతు న్నప్పటికీ న్యాయం చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికులను చర్చలకు పిలిచి పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం గంగాధర్, పద్మ, కారోబార్ జిల్లా నాయకులు శేఖర్, నాగేష్, జమీల్, జాకీర్, పోశెట్టి, రామవ్వ, లచ్చవ్వ, సునీత తదితరులు పాల్గొన్నారు.



రెంజల్ : జీపీ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు



ఎడపల్లిలో నిరవధిక సమ్మెలో పాల్గొన్న నాయకులు, కార్మికులు

మొండి బకాయిలు సకాలంలో వసూలు చేయాలి

- ఏపీడీ మురళీకృష్ణ

నవతెలంగాణ-లింగంపేట్

గ్రామాలలోని మహిళా సంఘాలు మొండి బకాయిలను సకాలంలో వసూలు చేయాలని ఏపీడీ మురళీకృష్ణ ఏపీఎంలకు, సీసీలకు సూచించారు. మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథకం కార్యాలయంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, గాంధారి, లింగంపేట్, తాడ్వాయి, సదాశివనగర్ మండలాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా తీసుకున్నటువంటి రుణాలు సకాలంలో చెల్లించే విధంగా సీసీలు బకాయిలు లేకుండా రికవరీ చేయాలన్నారు. 100శాతం రికవరీ చేసినట్లయితే ఆ సంఘాలకు అదనపు రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. స్త్రీనిధిలో పొదుపు తప్పనిసరిగా చేసుకోవాలని ఆయన సూచించారు. కష్టకాలంలో శ్రీనిధిలో పొదుపు డబ్బులతో సంఘాల అవసరాలు, అత్యవసరాలు తీర్చుకోవచ్చన్నారు. ప్రతినెల మహిళా సంఘాల సమావేశంలో పుస్తక నిర్మాణం తప్పనిసరిగా చేయాలన్నారు. చిన్న సంఘాలు ఆడిట్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. సంఘాలు ఆర్థికంగా ఎదిగి పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలతో కుటీర పరిశ్రమతో పాటు వ్యాపారంలో పురుషులతో పోటీపడాలన్నారు. ఈ డీపీఎం రవీందర్, సుధాకర్, సురేష్, ఆరు మండలాల ఏపీఎంలు శ్రీనివాస్, ప్రసన్న రాణి, రామ్ నారాయణగౌడ్, జగదీష్, రవీందర్ సీసీలు పాల్గొన్నారు.

బోరు తవ్వకం ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని రామాలయం వద్ద జడ్పిటిసి నిధులతో శుక్రవారం బోరు తవ్వకం పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లు లావణ్య, ఎంపీటీసీ శామునిసా పతిదిన్, సూర్యం పంతులు, నయిం, రాజేష్, విష్ణు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు నోట్ బుక్‌లు పంపిణీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో 100 మంది విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన నోట్ బుక్స్, బెడ్ షీట్స్, కార్పెట్స్, ట్రంక్ పెట్టెలు, ప్లేట్, గ్లాస్, స్వీట్ కప్పలను శుక్రవారం ఎంపీపీ మాధవి బలరాజ్ గౌడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాలమణి పోచయ్య, బి.సి హాస్టల్ వార్డెన్ నరేష్ పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్ అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రానికి చెందిన మున్నూరు కాపు ముద్దుబిడ్డ పశు వైద్య డాక్టర్ బండివార్ విజయ్ సామాజిక సేవలో భాగంగా మద్నూర్ మండలంలోని కొడిచెర గ్రామంలో బసవేశ్వర విగ్రహ ఏర్పాటు కోసం రూ.21 వేలు విరాళంగా అందజేయగా.. ఆయనపై ఏఎంసీ చైర్మన్ కొడిచెర గ్రామ నివాసుడైన సంగమేశ్వర్ 'నీ దగ్గర డబ్బులు ఎక్కడివి' అంటూ అనుచిత వ్యాఖ్యలతో ఆరోపణలు చేయడంతో ఆయన వ్యాఖ్యలకు నిరసనగా మున్నూరు కాపు సంఘం నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని డాక్టర్ బండి వార్ విజయ్ ఇంట్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. సామాజిక సేవ చేస్తే ఓర్వలేక డబ్బు ఎక్కడిది అంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తావా? అంటూ మండిపడ్డారు. సమావేశంలో పార్టీలకు అతీతంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, మున్నూరు కాపులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హామీలను మరచిన బీఆర్ఎస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కాసుల బాలరాజ్

నవతెలంగాణ-నసురుల్లాబాద్,(బీర్కూర్)

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కేసీఆర్ ప్రభుత్వం మరిచిపోయిందని, బీఆర్ఎస్ పార్టీ పై విరక్తి చెంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కాసుల బాలరాజ్ తెలిపారు. శుక్రవారం బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేత కాసుల బాలరాజ్ ఆధ్వర్యంలో కిష్టాపూర్ గ్రామానికి చెందిన కొందరు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు దగ్గరయ్యాయని అన్నారు. మండల అధ్యక్షులు బోయిని శంకర్, మాజీ సర్పంచ్ సానెపు గంగారాం, దేశాయి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పీరయ్య, యమా రాములు, రఫీ, సొసైటీ ఉపాధ్యక్షులు దొంతురం గంగారాం, సాయిలు, తోట మాణిక్యం, ఐనాల సాయిలు, బోయిని గంగాధర్ హుసేన్, బాశెట్టి, నీరడి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

- ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

నవతెలంగాణ-దోమకొండ

చాకలి ఐలమ్మ ఆశయం సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ అన్నారు. మండల కేంద్రంలోని బాలికల పాఠశాల ముందు నూతనంగా నిర్మించిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల కోసం ఐలమ్మ చేసిన పోరాటం మరువ లేనిదని, ప్రతి ఒక్కరూ ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా దోమకొండ రజక సంఘం అభివృద్ధి కోసం 10 లక్షలు మంజూరు చేశామని, రజకుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఐలమ్మ ముని మనవడు సంపత్, గ్రంథాలయ చైర్మన్ పున్న రాజేశ్వ ర్, జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, జడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్, ఎంపీపీ కనుగంటి శారదా, మం డలాధ్యక్షులు మధుసూదన్ రావు, వైస్ ఎంపీపీ బాపిరెడ్డి, సర్పంచ్ అంజలి శ్రీనివాస్, సీడీసీ చైర్మన్ నరసయ్య, కుంచాల శేఖర్, మండలాధ్యక్షుడు గాంధ్ర మధుసూదన్ రావు, రజక రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, రైతుబంధు మండల కన్వీనర్ తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్

తండాల రూపురేఖలు మారాయి

- తెలంగాణ వచ్చాకే అది సాధ్యమైంది
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-రామారెడ్డి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ తాండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన తర్వాత, తండాల రూపురేఖలు మారాయని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కన్నాపూర్, కన్నాపూర్ తాండ, గిద్ద, గోకుల్ తాండలకు చెందిన 106 మంది పోడు భూముల లబ్దిదారులకు పట్టాలను కన్నాపూర్ తాండ, గోకుల్ తండాలో అందజేశారు. కన్నాపూర్ తండాలో రూ. 20లక్షలతో సీసీ రోడ్లు, రూ.10లక్షలతో డ్రైనేజీ పనులను ప్రారంభించారు. గోకుల్ తండాలో రూ.10 లక్షలతో సిసి రోడ్లు, రూ.5లక్షలతో సీసీ డ్రైనేజ్, రూ.5లక్షలతో జగదాంబ గుడి ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సురేందర్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణ యం వల్లనే పోడు పట్టాలు అందాయని, ఉమ్మడి జిల్లాలో పోడు పట్టాలు కావా లని, గిరిజనులకు అటవీ అధికారులతో ఇబ్బందులు ఉన్నాయని, అవకాశం వచ్చి నప్పుడల్లా సీఎంను అడిగిన ఏకైక వ్యక్తిని తానేనని అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 3 వేలకు పైగా పట్టాలు అందిస్తున్నామని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు అయినా కాంగ్రెస్, బీజేపీలు మాయమాటలు చెప్పి ఓటు బ్యాంకుగా గిరిజనులను వాడుకున్నారని అన్నారు. గిరిజనులకు గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసి, మంచి భోజనంతో, విద్యను అందిస్తున్నామని అన్నారు. పోడుపట్టాలు అందనివారు ఆందోళన చెందవద్దని, వారికి కూడా అందేలా కృషి చేస్తానని, పోడుపట్టాలు అందజేత నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఎంపీపీ దశరథ్ రెడ్డి, సర్పంచులు చందర్ నాయక్, లలిత లింబాద్రి నాయక్, వైస్ ఎంపీపీ రవీందర్రావు, ఎంపీటీసీ ప్రవీణ్‌గౌడ్, సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి రెడ్డి, ఉప సర్పంచ్ సర్మన్ నాయక్, తిరుపతి నాయక్, మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ గౌడ్, కాసర్ల రాజేందర్ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జాజాల

బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు
స్వయం ప్రతిపత్తి హోదా

నవతెలంగాణ-బిచ్కుంద

గ్రామీణ ప్రాంత నేపథ్యం కలిగిన బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల మూడు దశాబ్దాలుగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొం టూ ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దిన ఘనత ఈ కాలేజీకి సొంతం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంచలంచెలుగా ఎదుగుతూ స్వయం ప్రతిపత్తి (ఆటానామస్) హోదాను సాధించింది. ఈ సందర్భంగా ఎంపీపీ అశోక్ పటేల్, పీఆర్‌టీయూ జిల్లా నాయకులు కుషాల్, గ్రామ పెద్దలు మల్లి ఖార్జునప్పా, అసద్ అలీ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీని సన్మానించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీ మాట్లాడుతూ.. మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన బిచ్కుందలో 1988లో ఆర్ట్స్ గ్రూప్‌లతో కళాశాల ప్రారంభించి, 2008 సంవత్సరంలో నూతనంగా సకల సదుపాయాలతో నిర్మించిన భవనంలో సైన్స్ కోర్సులను తీసుకువచ్చామని, 2014 సంవత్సరంలో న్యాక్ వారిచే 'సీ' గ్రేడ్‌ను పొంది, 2022 సంవత్సరంలో న్యాక్ వారిచే "ఏ" గ్రేడ్‌ను పొందిందని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో ఏ గ్రేడ్ సాధించిన తొలి కళాశాల ఘనత బిచ్కుంద డిగ్రీ కళాశాలకు దక్కిందని అన్నారు. ఈ క్రమంలోనే సీసీఈ కమిషనర్ నవీన్ మిట్టల్ ప్రేరణతో స్వయం ప్రతిపత్తి కొరకు దరఖాస్తు చేయగా 06 జులై 2023 రోజున స్వయం ప్రతిపత్తి హోదాను ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఈ స్వయం ప్రతిపత్తి హోదా 10 సంవత్సరాల కాలపరిమితి అనగా 2023 నుంచి 2033 వరకు కలిగి ఉంటుందని దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రపంచ పోటీని ఎదుర్కొనే సామర్థ్యం పెంచుకునే అవకాశం కలుగుతోందని ప్రిన్సిపాల్ అన్నారు. దీంతో సొంతంగా ఉద్యోగ, ఉపాధి ఓరియంటేషన్ కోర్సులు ప్రవేశపెట్టే వీలుంటుందని చెప్పారు. త్వరలోనే పీజీ కోర్సులు తీసుకురావడమే మా ముందున్న లక్ష్యమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ స్వయం ప్రతిపత్తి హోదాను సాధించుటకు ఎల్లవేళల సహాయ సహకారాలు అందించిన స్థానిక ఎమ్మెల్యే హనుమంత్ షిండేకు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులకు, అధ్యాపకులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కళాశాల స్వయం ప్రతిపత్తి హోదా సాధించడం పట్ల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, కుమార్ సెట్, పురుషోత్తం సేట్, డాక్టర్ రాజు కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, అధ్యాపకులు ఉన్నారు.



ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

ఇందూర్ క్యాన్సర్ ఆస్పత్రిలో ఐసీయూ కేంద్రం ప్రారంభం



ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-మోపాల్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్‌లో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పది పడకల ఐసీయూ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాల్లో ఒక్క రూపాయి ఖర్చు కాకుండా పేదలకు ఆరోగ్యశ్రీ ఆధ్వర్యంలో నడుపుతున్నందుకు మేనేజింగ్ డైరెక్టర్ చిన్నబాబుని కలెక్టర్ అభినందించారు. జిల్లా యంత్రాంగం తరపున ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లవేళలా అందిస్తామని, ప్రాణాంతకరమైన క్యాన్సర్‌ను రూపుమాపడానికి డాక్టర్లు చేస్తున్న ప్రయత్నాన్ని తాను మర్చిపోలేనని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజేశ్వర్, ఇన్ఫోసిస్ కంపెనీ మేనేజ్మెంట్ వంశీ, డాక్టర్ కిరణ్, హాస్పిటల్ యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

రాజీవ్ శుక్లాను కఠినంగా శిక్షించాలి

- దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-బోధన్

మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో నిరుపేద గిరిజను డిపై మూత్రం చేసిన ఘటనలో నిందితుడు అయిన బీజేపీ నేత రాజీవ్ శుక్లాను చట్టరీత్య కఠినంగా శిక్షించి ఉరితీయాలని కోరుతూ శుక్రవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత సంఘాల నాయకులు నిందితుడి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితు లపై ఏ పార్టీల నాయకులైన దౌర్జన్యాలు, అఘాయిత్యాలు చేస్తే తరిమి కొడతామని హెచ్చరించారు. అలాగే రాబోయే రోజుల్లో దళితులు సంఘ టితమై బీజేపీ ప్రభుత్వాన్ని తరిమి కొడతామని హెచ్చరించారు. దళితులపై దాడులు జరిగిన సందర్భంలో ఆ పార్టీలో ఉన్న దళిత నేతలు తక్షణమే రాజీ నామా చేసి బయటికి రావాలని కోరారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బాలరాజ్, నవీన్, స్వామి, మాజీ కౌన్సిలర్, స్వామి, ఎల్లయ్య, ఈశ్వర్, రాజు, సాయిలు, గంగాధర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

బోధన్‌లో కమ్యూనిటీ కాంట్రాక్ట్ సర్చ్

నవతెలంగాణ-బోధన్‌టౌన్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం బోధన్ పట్టణంలోని ఆటోనగర్, ఇందిరమ్మ కాలనీలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ సర్చ్ నిర్వహించినట్లు ఏసీపీ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ నేతృత్వంలో ఉదయం ఐదు గంటల నుంచి కాలనీలోని ఇండ్లలో తనిఖీలు చేపట్టారు. కాలనీలో నివసించే వారి చిరునామా, నివాస పత్రాలను, ఆధార్ కార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ బోధన్ పట్టణంలో జరిగే పలు నేరాలలో కొన్ని ప్రాంతాల వారి పాత్ర ఉండడంతో కమ్యూనిటీ కార్డెన్ నిర్వహించినట్లు తెలిపారు. పౌరుల నివాస పత్రాలు, ఆధార్ కార్డులను పరిశీలించామని, వాహనాలను తనిఖీ చేసి వారి పత్రాలను పరిశీలించామని తెలిపారు. అందులో 13 వాహనాలకు సంబంధించిన పత్రాలు సక్రమంగా లేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌కు తరలించామని వాటికి సంబంధించిన సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకువెళ్లాలని ఆయన పేర్కొన్నారు. పౌరులు దుర్వ్యసనాలకు బానిస కాకూడదని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా గంజాయి, గుట్కా లాంటి వాటికి దూరంగా ఉండాలని కోరుతూ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో రుద్రూర్ సీఐ, డివిజన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

సీఏలో యానంపల్లి విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని యానంపల్లి గ్రామానికి చెందిన దాసరి వంశీ సీఏ ఫైనల్ పరీక్షల్లో 472 మార్కులు సాధించి సీఏగా ఎంపికైనట్లు జడ్పీటీసీ సభ్యురాలు దాసరి ఇందిరా లక్ష్మీనర్సయ్య శుక్రవారం తెలిపారు. లక్ష మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఆల్ ఇండియా స్థాయిలో దాసరి వంశీ మంచి ర్యాంకు సాధించి సీఏగా సెలక్ట్ అయ్యాడన్నారు. వంశీని జడ్పీటీసీ ఇందిరా లక్ష్మీనర్సయ్యతో పాటు తల్లిదండ్రులు దాసరి రాము, సులోచన ప్రత్యేకంగా అభినందించారు. మున్ముందు మరింతగా రాణించలని వారన్నారు.

బ్యాంకు మేనేజర్ బదిలీ



నవతెలంగాణ - ముప్కాల్

తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ టి.సంపత్ కుమార్ బదిలీపై ఆర్మూర్ కు వెళ్లారు. మూడు సంవత్సరాలపాటు ఆయన ఖాతాదారులకు సేవాలను అందించారు. ముప్కాల్ బ్రాంచ్ కు అందించిన సేవలకు పలు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంలో పలువురు ప్రముఖులు ఆయనను సత్కరించారు. సత్కరించిన వారిలో కిసాన్ కేత్ మండల అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, ఏపీఎం ప్రసాద్ రావ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు అంజయ్య ఉన్నారు. కార్యక్రమంలో బ్యాంకు క్యాషియర్ భావన, సిబ్బంది గణేష్ పవర్, హరీష్ రెడ్డి, శ్రీకాంత్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

జీవోలను అమలు చేయని ప్రభుత్వం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు
- రెండోరోజు జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-విలేకరులు

నవీపేట్:కార్మికుల కోసం ప్రభుత్వం ఇచ్చిన జీవోలను ఎందుకు అమలు చేయదని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు ప్రశ్నించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల రెండవ రోజు సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ప్రభుత్వమే ఇచ్చిన జీవో 60 ప్రకారం 19500 వేతనం ఇవ్వాలని అన్నారు. సమ్మెకొనసాగుతుండగా ప్రభుత్వం అధికారులతో సమ్మెను నీరుగార్చే ప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. డిఎల్‌పిఓ నాగరాజు కార్మికులను భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా సమ్మె డిమాండ్లను పరిష్కరించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెకు కాంగ్రెస్ నాయకులు రవి, వార్డు సభ్యులు శోభా అశోక్ మద్దతు పలికారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్, మేకల ఆంజనేయులు, బద్దం పోశెట్టి, రవి, అనురాధ, గంగమణి, లక్ష్మణ్, కార్మికులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికుల జెఎసి ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ.. కార్మికులు ప్రాణాలకు సైతం లేక్క చేయకుండా ప్రజలకు సేవ చేసినా ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. ఇకనైనా న్యాయమైన డిమాండ్లను పరిష్కారించడానికి ప్రభుత్వం కృషి చేయాలని వారన్నారు. కార్యక్రమంలో మురళి, రవి, పోశెట్టి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



నవీపేట్ : మాట్లాడుతున్న రమేష్‌బాబు



ఆర్మూర్ : సమ్మెలో పాల్గొన్న జీపీ కార్మికులు

వేల్పూర్:సమ్మెలో భాగంగా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎంపిడిఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి కాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ కార్మికుల వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలని, ప్రమాద బీమా 10 లక్షలు కట్టాలని, పీఎఫ్, ఈఎస్ఐ, చట్టాలను వర్తింపజేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మిక సంఘాల జేఏసీ నాయకత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నర్సయ్య, నారాయణమ్మ, భాగ్య, వెంకమ్మ, గంగాధర్ అంక్సాపూర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ :గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు రెండవ రోజు సమ్మె శుక్రవారం పట్టణ ఎంపీడీవో కార్యాలయం వద్దకొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ కన్వీనర్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసు మాట్లాడుతూ రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 50వేల మంది ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమ్మె ప్రారంభించగానే ప్రభుత్వం ఉద్యోగ, కార్మికుల మీద ఒత్తిడి పెంచడం దుర్మార్గమని ఆయన అన్నారు. కార్మికులు తమ భవిష్యత్తు కోసం బెదిరింపులను లెక్కచేయకుండా సమ్మె కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జేఏసీతో చర్చలు జరిపి కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సిఐటియు ఆర్మూ మండల అధ్యక్షులు కుతాడి ఎల్లయ్య మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షులు తొగటి భూమన్న సంఘీభావం తెలిపారు. మండల గ్రామ పంచాయతీ జేఏసీ నాయకులు ఆలూరు పోశెట్టి, పద్మారావు, గంగ సాయిలు, మచ్చర్ల చిన్న గంగాధర్, లక్ష్మణ్, రాజు, మేడిదపల్లి నల్లా, రాంపూర్ పోసాని, కల్లెడ గంగు, తదితరులు పాల్గొన్నారు.

11న స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్లకు ఎంపికలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణా రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్, హకీంపెట్, రీజినల్ స్పోర్ట్స్ స్కూల్, కరీంనగర్, ఆదిలాబాద్ లో 4వ తరగతి, 5వ తరగతిలో అడ్మిషన్లకోసం జిల్లా స్థాయిలో ఈనెల 11న నిజామాబాద్ లోని నాగారం వద్ద గల రాజారం స్టేడియంలో నిర్వహిస్తారని జిల్లా యువజన, క్రీడల అధికారి ముత్తన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతిలో అడ్మిషన్లు పొందే అభ్యర్థులు 2014 సెప్టెంబర్ 01 నుండి 2015 ఆగస్టు 31 మధ్యలో జన్మించిన ఉండాలని, 5వ తరగతిలో అడ్మిషన్ పొందే వారు 2013 సెప్టెంబర్ 01 నుండి 2014 ఆగస్టు 31 మధ్యలో జన్మించిన ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుతం చదువుతున్న స్కూల్ నుండి వయస్సు, స్టడీ సర్టిఫికెట్స్, పుట్టిన తేది సర్టిఫికెట్, 10 లేటెస్ట్ పాస్పోర్ట్ సైజు ఫొటోలు, 3వ, 4 వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ కాపీలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని తెలిపారు. జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ఎంపికకోసం ఎత్తు, బరువు, 30 మీటర్స్ ఫ్లేయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, షు షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, 1 కేజీ, మెడిసిన్ బాల్ పుట్, 800 మీటర్స్ రన్, మెడికల్ టెస్ట్ పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా మండల విద్యాశాఖ అధికారులు ఈనెల 05లోపు మండల స్థాయిలో ఎంపికలు నిర్వహించి ప్రతిభావంతులైన విద్యార్థులను ఈనెల 11 న రాజారం స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ వారు నిర్వహించే జిల్లా స్థాయి ఎంపికలలో పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ 9701177144కు సంప్రదించాలని పేర్కొన్నారు.

జూనియర్ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-మాక్లూర్



మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎనుకున్నారు. మండల అధ్యక్షుడుగా కే. మోహన్, ఉపాధ్యక్షులుగా ఎం. శ్రీకాంత్, ఏ. హరీష్, జనరల్ సెక్రెటరీగా బి. రమేష్, కోశాధికారిగా ఎం. వినయ్ కుమార్‌ను ఎన్నుకున్నారు.

పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించాలి



ర్యాలీగా వెళ్తున్న నాయకులు, విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీను అరికట్టాలని పిడిఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్స్ ఇవ్వలేదని అన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, డీఈవో, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని, ప్రవేట్ విద్యా సంస్థలలో పుస్తకాలు యూనిఫామ్స్ అమ్ముతున్న వాటిపై చర్యలు తీసుకోవాలని, నిబంధనలు పాటించని శ్రీ చైతన్య, నారాయణ పాఠశాలలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్. జిల్లా నాయకులు మనోజ్ ,సునీల్, నిఖిల్ నగర నాయకులు విజయ్, గంగాధర్, సాయి, బన్నీ పి.డి.ఎస్.యూ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష

నవతెలంగాణ-మోపాల్

అతిగా మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి రెండురోజుల జైలు శిక్ష విధించినట్టు ఎస్ఐ మహేష్ శుక్రవారం తెలిపారు. గురువారం రాత్రిమోపాల్ చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. అతిగా మద్యం తాగిన బాడ్సి గ్రామానికి చెందిన ఓమక్క గంగాధర్‌ను కోర్టుకు సబ్మిట్ చేశారు. అతిగా మద్యం సేవించి వాహనం నడిపినందుకు జడ్జి రెండు రోజుల కరాగర శిక్ష విధించినట్టు చెప్పారు. అలాగే 8 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయినట్టు తెలిపారు.

ఏర్గట్లలో 'ఫ్రైడే డ్రై డే'

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని అన్ని గ్రామాల్లో మండల ప్రాథమిక వైద్యశాలకు చెందిన వైద్యులు ఫ్రైడే, డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ ప్రసన్న ప్రియ మాట్లాడుతూ... వర్షాకాలంలో దోమలవల్ల వచ్చే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, మొదలగు వ్యాధులను అరికట్టడానికి ప్రజలు వర్షపు నీరు, మురుగు నీరు నిలువకుండా చూసుకోవాలని తెలిపారు. ఇంట్లో పాడైన పాత వస్తువుల్లో నిరునిల్వకుండా ప్రజలు గమనించాలని అన్నారు. మురుగు నీటి వల్ల దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాన బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. నీరు నిల్వ ఉంటే మార్చాలని ఇదే ఫ్రైడే,డ్రై డే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. హెల్త్ సూపర్ వైజర్ మారుతి,హెల్త్ అసిస్టెంట్ పండరీ,ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన సర్పంచ్

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని నాగేంద్ర నగర్ గ్రామంలో పల్లె ప్రగతి హరితహారంలో భాగంగా సర్పంచ్ మంజుల బాలాజీ గౌడ్ గ్రామక్రీడా ప్రాంగణంలో శువ్రకారం మొక్కలు నాటారు. మొక్కలు పెంచడం వల్ల ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలెఓ పంచాయితీ కార్యదర్శి సంధ్యారాణి, ఉపసర్పంచ్ కుర్మ శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రదీప్ గౌడ్, ఉపాధిహామీ కూలీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని న్యావనంది గ్రామ పంచాయతీ పరిధిలోని నారాయణపల్లి గ్రామంలో పిర్యాది పూజారి లక్ష్మీ ఇంట్లో దొంగతానికి పాల్పడిని వ్యక్తి అరెస్టు చేసినట్టు ఎస్ఐ నర్సింలు శుక్రవారం తెలిపారు. ఇంటి తలుపులు లేపి అలమారాలో గల బంగారు చెవి కమ్మలు, మాటీలు దొంగతనం చేసిన గుర్రం రాజేష్‌ను ఆయన ఇంటి వద్ద అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మెండోర

మండలంలోని సావెల్ గ్రామానికి చెందిన శేఖర్ అనారోగ్యం కారణంగా గురువారం మరణించారు. విషయాన్ని తెలుసుకున్న ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల.సునీల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని వ్యక్తం చేసి కుటుంబీకులకు ధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట సునీల్ సేన సభ్యులు ఉన్నారు.

నాయకపోడు ఆలూరు మండల సంఘం ఎన్నిక

నవతెలంగాణ-మాక్లూర్

ఆలూరు మండలంలోని నాయకపోడు మండల సేవసంఘంను ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను నిజామామాడ్ జిల్లా ఆదివాసి నాయకుడు సేవాసంఘం జిల్లా అధ్యక్షులు గాండ్ల రాంచందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలూరు ఆదివాసి నాయకపోడు సేవాసంఘం అధ్యక్షులుగా పుట్టకిరణ్ (ఆలూర్), ప్రధాన కార్యదర్శిగా తౌడు మహేష్ (రాంచంద్రాపల్లి), సార్ల క్షడిగా (శ్రీకాంత్ (పేణం),



నూతన కమిటీ సభ్యులు

జాయింట్ సెక్రెటరీగా మంథని పవన్ (ఆలూర్), కోశాధికారిగా భోజన్న, ఉపాధ్యక్షులుగా గట్టు నర్సయ్య (దేగాం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా గాండ్ల రాంచందర్ మాట్లాడుతూ.. రాజకీయా లకు అతీతంగా కుల సంఘాన్ని అభివృద్ధి చేసుకుందా మని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమ ంలో మండల నాయికపోడు సేవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వాటర్ ఏటీఎంలా గుత్ప ప్రాజెక్టు

- ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి
- ఆర్మూర్ నియోజకవర్గం అగ్రికల్చర్ హబ్

నవతెలంగాణ-నందిపేట్

ఉమ్మడి రాష్ట్రంలో గుత్ప ప్రాజెక్టుని పట్టించుకున్న నాథుడే లేడని రాష్ట్రం ఏర్పడిన తర్వాత నేడు పచ్చని పొలాలు లిఫ్ట్ ద్వారా పండుతున్నాయని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. నందిపేట్ మండలం సిహెచ్ కొండూరు ఉమ్మెడ గ్రామం వద్ద గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా శుక్రవారం జీవన్ రెడ్డి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ..... ఉమ్మడి రాష్ట్రంలో గుత్ప ప్రాజెక్టు నీటి కోసం ఆందోళనలు చేయని రోజు లేదన్నారు. కేసీఆర్ సీఎం అయిన తరువాత మనం ఎప్పుడు కావాలంటే అప్పుడు నీటిని డ్రా చేసుకునే వాటర్ ఏటీఎం లా గుత్ప ప్రాజెక్టు రైతులకు జీవనాధారంగా మారిందన్నారు.

బస్సు ఎక్కిన ఎమ్మెల్యే.

గుత్ప నీటిని విడుదల చేసిన అనంతరం ఎమ్మెల్యే జీవన్ రెడ్డి బస్సులో ప్రయాణించారు. ఏడు సంవత్సరాల కిందట ఇక్కడి ప్రజలు కేవలం పుట్టి(చిన్న పడవ)ల ద్వారానే ఇతర గ్రామాలకు ప్రయనించేవారన్నారు. గోదావరి నదిపై బిడ్జి నిర్మించి ఉమ్మెడ-పంచగూడ ప్రజలకు ఎంతో మేలు జరిగిందని పేర్కొన్నారు. నీరు పెరిగినప్పుడు ఆర్మూర్, నిర్మల్ మీదుగా, లేదా బాసర, బైంసా మీదుగా లోకేశ్వరం, ముధోల్ మండలాలకు రాకపోకలు సాగించే వారని జీవన్ రెడ్డి గుర్తు చేశారు. దాదాపు70 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. ఇప్పుడు ఉమ్మెడ-పంచగూడ వంతెన నిర్మాణంతో నందిపేట్ నుంచి కేవలం 15 కిలోమీటర్ల దూరంతోనే రాకపోకలు సాగుతున్నాయని పేర్కొన్నారు. వంతెన నిర్మాణం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నందిపేట్ మండల అధ్యక్షులు మచ్చర్ల సాగర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రాముల పోశెట్టి, ఉమ్మెడ ఎంపీటీసీ మనోజ్, కొండూరు సర్పంచ్ ప్రభాకర్ , వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



బస్‌లో టికెట్ తీసుకుంటున్న జీవన్‌రెడ్డి

తిర్మన్‌పల్లి విడిసి అధ్యక్షుడిగా గోపు గోవర్ధన్ నియామకం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా గోపు గోవర్ధన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం తిర్మన్ పల్లి గ్రామంలో గత గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, నూతన కమిటీ సభ్యులు సమావేశమై నూత కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గోపు గోవర్ధన్, గడ్డం కిషన్, చిన్న లింగన్న, గోపురెడ్డి అనివాస్, కొత్త కుమరయ్య, ఎర్రోళ్ల సాయన్న చెక్‌పవర్), కాపెట్టి రామేష్, వడ్లూరి అవినాష్, వేముల నవీన్, తెడ్డు అబ్బయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి, గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారన్నారు. కార్యక్రమంలో మాజీ విడిసి అధ్యక్షులు ధర్పల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

డిఈఓ, ఎంఈఓ, టీచర్, వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలి



మాట్లాడుతున్న సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఖాళీగా ఉన్నటువంటి డిఇఓ, ఎంఇఓ టీచర్ వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ సుధాకర్ అన్నారు. అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాలూర్ రోడ్‌లో గల ఏఐటియుసి కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్క్ షాప్ జిల్లా అధ్యక్షురాలు అంజలి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పైన పోరాటాలకు సిద్ధంగా కావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు ఎన్నికల మేనిఫెస్టోలో కేజీ నుండి పీజీ ఉచిత విద్య ఇస్తామన్న మాట ఆచరణలో పెట్టలేక పోయిందని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందలేదని, పాఠశాలలు ప్రారంభమై 24 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. పెండింగ్‌లోఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని సంక్షేమహాస్టర్ విద్యార్థులకు మెస్, కాస్మెటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్నటువంటి డిఇఓ, ఎంఇఓ టీచర్ వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం, జిల్లా సహాయ కార్యదర్శి కుశాల్, కైలాష్, శుభం, శిరీష, నవీన్, వంశీ ,అంబాదాస్ తదితరులు పాల్గొన్నారు.

కూనంనేని సాంబశివరావు అరెస్టు ఖండిస్తున్నాం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వరంగల్ పర్యటనకు వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు ను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని సీపీఐ నిజామాబాద్ జిల్లా సమితి నాయకులు అన్నారు. సిపిఐ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్వే స్టేషన్ ముందు అక్రమ అరెస్టులు ఖండిస్తూ నిరసన తెలిపారు. వరంగల్‌లో శాంతియుత నిరసన చేస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కడపల్లి శ్రీనివాస్, నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామనిజిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని, బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై మోడీ మాట్లాడడం లేదని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని అన్నారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ అర్బన్ నియోజకవర్గ కార్యదర్శి వై.ఓమయ్య, సిపిఐ దక్షిణ మండల కార్యదర్శి పి రంజిత్ కుమార్, సిపిఐ జిల్లా నాయకులు బి.రఘురాం, హనుమాన్లు,అనిల్, ఆలీ ఇమ్రాన్, అమర్, కుషాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్

పార్టీలకు స్థలం ఇవ్వాలన్న జీవో బీఆర్‌ఎస్‌కే పరిమితమైంది



మాట్లాడుతున్న దేగాం యాదాగౌడ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రతి పార్టీ కార్యాలయానికి ఎకరం స్థలం ఇవ్వాలన్న జీవో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంకు మాత్రమే పరిమితమైందని పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ ఇంఛార్జిలతో జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల, గ్రామ కమిటీలు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. జీవో ప్రకారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఎకరం స్థలం ఇవ్వకపోతే ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. కేసీఆర్, కేటీఆర్, కవిత వంద రోజుల్లో బోధన్ సారంగాపూర్, ముత్యంపేట్, షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించి, రైతులను ఫ్యాక్టరీపై ఆధారపడి బతుకుతున్న ఉద్యోగులకు ఆదుకుంటామని మోసం చేశారని ఆరోపించారు. పసుపు బోర్డు, పసుపునకు మద్దతు ధర కవిత మరిచిపోయిందని, ఎన్నికల్లో ఎంపీ అరవింద్ ఐదు రోజుల్లో బోర్డు తెస్తానని, పదిహేను వేల మద్దతు ధర ఇప్పిస్తానని, బాండ్ పేపర్ మీద రాసి రైతాంగాన్ని మోసం చేశాడని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు సంగతి మరిచిపోయారని, వడ్ల కొనుగోలులో రైతుల దగ్గర నుండి కడతా రూపంలో క్వింటాలుకు 10 కిలోల వరకు తీసుకొని, వాటినే రైతుబంధు రూపంలో తిరిగి ఇచ్చారని మండిపడ్డారు. కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ వినోద్ కుమార్, జగిత్యాల ఇంచార్జ్ మహంకాళి రాజన్న, కోరుట్ల ఇన్చార్జ్ మానుక ప్రవీణ్, బాల్కొండ ఇంచార్జ్ రాజన్న, నిజామాబాద్ రూరల్ ఇంచార్జ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్, వైద్యకళాశాలలో సమస్యలు పరిష్కరించాలి

- మురుగునీటి శుద్ధి పనులు ప్రారంభించాలి
- మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశబ్ది దగా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పాల్గొని పట్టణ మురుగునీటి శుద్ధి ప్రాజెక్టును, ప్రభుత్వ ఆసుపత్రిని, ప్రభుత్వ వైద్య కళాశాలను శుక్రవారం సందర్శించారు. ఆయనతోపాటు పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు తాహిర్ బిన్ హమ్దాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రారంభించిన భూగర్భ మురుగునీరు శుద్ధి ప్రాజెక్టు పనులు అడుగు ముందుకు పడడం లేదని తెలిపారు. 246 కోట్ల ప్రాజెక్టులో కమిషన్లు తీసుకున్నారు తప్ప ప్రయోజనం లేకుండా పోయిందని మండిపడ్డారు. ఇప్పటికైనా మురుగునీటిని సేకరించి ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి మాట్లాడారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో జిల్లాకు ఆస్పత్రిని మంజూరు చేయించానని ఆస్పత్రిలో సరైన వైద్య పరికరాలు వైద్య సిబ్బంది లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేసి రోగుల సంఖ్యకు సరిపడా వైద్య సిబ్బందిని నియమించాలని అన్నారు. అనంతరం మెడికల్ కళాశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసు కున్నారు. వైద్య కళాశాలలో మౌలిక వసతులు, బోధన, బోధనేతర సిబ్బంది కొరత కొట్టొచ్చినట్టు కనబడుతుందని తెలిపారు. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్.ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న మెడికల్ కళాశాలలను అభివృద్ధి చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. మౌలిక వసతులు మెరుగుపరిచి, బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలని ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్‌గౌడ్, పిసిసి కార్యదర్శి రాంభూపాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దయాకర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంతిరెడ్డి రాజారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్, అబూద్ బిన్ హమ్దాన్, సేవాదళ్ సంతోష్, పీసీసీ డెలిగేట్ ఈసా, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని కొండాపూర్ గ్రామం వివిధ ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు టీపీసీసీ వైస్ చైర్మన్ మదన్ మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు లింగంపేట్ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బుర్ర నారాగౌడ్ తెలిపారు. గ్రామానికి చెందిన పలువురు ఆయా పార్టీలకు చెందిన నాయకులు, ఆయా పార్టీలకు స్వస్తిపలికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ మండలాధ్యక్షులు గోవింద నాయక్, మండల మైనార్టీ నాయకులు రఫీకోద్దీన్, ఇర్ఫాన్ తదితరులున్నారు.

నాందేడ్ ఎంపీ ప్రతాప్‌రావు పాటిల్‌ను కలిసిన నీలా రామాలయ కమిటీ

నవతెలంగాణ-రెంజల్

మహారాష్ట్రలోని బాలాపూర్ గ్రామ శివారులోనున్న రామాలయానికి చెందిన 75 ఎకరాల భూమి విషయంపై నీలా రామాలయ కమిటీ సభ్యులు శుక్రవారం నాందేడ్ జిల్లా ఎంపీ ప్రతాప్ రావు పాటిల్ ను కలిసి ఆ భూమి సమస్యను ఆయనకు వివరించారు. ఎంపీ ప్రతాప్ రావు పాటిల్ వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌కు చరవాణి ద్వారా సమాచారాన్ని అందజేసి ఆ భూమి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించినట్టు రామాలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఎంపీని కలిసిన వారిలో మండల ఉపాధ్యక్షులు ఖ్యాతం యోగేష్, స్థానిక నాయకులు రాఘవేందర్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకాం కిషన్, సభ్యులు ఎన్ గంగాధర్, రాఘవాచారి, గ్యాదర్ సాయిలు, గంగన్న, మదారి రాజేందర్, వెంకట్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమానత్వం, సమాజహితమే..

ఎమ్మార్పీఎస్ ఉద్యమ గమ్యం

- ఎస్సీ వర్గీకరణ సాధన కోసం పోరాడుదాం
- ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నాయకులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

మద్నూర్ : కుట్రలను చేధిస్తూ, ఉద్యమ ద్రోహుల వెన్నుపోట్లను భరిస్తూ, స్వార్థపరుల కల్పించే అడ్డంకులను.. సమానత్వం, సమాజహితమే.. ఎమ్మార్పీఎస్ ఉద్యమ గమ్యం అని ఎంఎస్‌యూ రాష్ట్ర నాయకులు బాలు యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రస్తుతం అనాథ పిల్లల సంక్షేమం కోసం ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మరోతి కర్రేవార్, కొలవార్ పండరి, మరోతి గడ్డంవార్, రాజు గడ్డంవార్, లక్ష్మణ్ గాడ్డంవార్, మరోతి, గంగారాం, సంగ్రామ్, అంజయ్యా ఈర్వా, హన్మంత్, మరోతి రామ, పండరి, దేవదాస్, రాజేందర్, రాజు ద్యాపుర్వార్, రాందాస్, రామ గడ్డంవార్, నగేష్ రాజు, సంతోష్, అనిల్, శ్రీకాంత్, సంతోష్ కొంబ్లే, లక్ష్మణ్ సంబజి, శ్రీకాంత్, లక్ష్మణ్ ద్యపుర్వార్ తదితరులు యువకులు పాల్గొన్నారు.



మద్నూర్ : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకల్లో నాయకులు



బోధన్‌లో..

బోధన్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బోధన్ మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకులు దండోరా జెండాను ఆవిష్కరించారు. ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ అధినేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ 58వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ డల్లా సురేష్ మహాజన్ మాట్లాడుతూ జూలై 7, 1994న ఎంఆర్పిఎస్ ఆవిర్భవించిందని అన్నారు. ఎస్సి వర్గీకరణ సాధనకై ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ నిరుపేదల హక్కుల సాధనకై ఉద్యమించి అండగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పానుగంటి భరత్, ఎమ్మార్పీఎస్ కోకన్వీనర్ మందర్నా మారుతి, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు, కార్యకర్తలు తాడేం భూమయ్య, బూరె శంకర్, పర్వకుల వినోద్, ప్రసాద్, బాలయ్య, సాయి, పోచిరాం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండల కేంద్రంతో పాటు, కల్యాపూర్, సాటాపూర్, నీలా గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సీనియర్ నాయకులు లక్ష్మీగారి భూమయ్య మాట్లాడుతూ.. సామాజిక న్యాయమైన ఎస్సీ వర్గీకరణ ప్రధాన లక్ష్యంగా గత మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సామాజిక పోరాటాల ఎన్నో చేసి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని ఆయన కొనియాడారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశ పెట్టకపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారి పోశెట్టి, కిన్నెర మోహన్, గుర్రాల పోశెట్టి, మాదిగ లక్ష్మణ్, స్వామి, ఎల్ పి పోచయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగల ఆత్మగౌరవ పతాకం దండోరా జెండాను ఆవిష్కరించారు. అలాగే మందకృష్ణ మాదిగ 58వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు డల్లా సురేష్ మాట్లాడారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించేవరకూ పోరాటం విరమించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుడ్డ పోశెట్టి మాదిగ, ఏఆర్పి సాయి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కర్రోల్ల గంగాధర్, అలికే అబ్బులు, అజయ్ కుమార్, పిల్లంగోల సాయిలు, వికలాంగులు సాకలి సాయిలు, లక్ష్మీ, గంగాధర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే వెలుతురు



అధికారులు లేకున్నా వెలుగుతున్న బల్బులు

నవతెలంగాణ-వర్ని

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు లేకున్నా కరెంట్ బల్బులు, ఫ్యాన్‌లు మాత్రం తిరిగుతూనే ఉన్నాయి. ఎంపీడీఓ కార్యాలయానికి నిధుల కొరత ఉందని అధికారులు చెబుతున్నా.. విద్యుత్‌ను మాత్రం వృథాగా వాడుతున్నారు. శుక్రవారం కార్యాలయంలో ఎంపీడీఓ, ఎంపీఓ గదులలో అధికారులు లేకున్నప్పటికీ విద్యుత్ దీపాలు, ఫ్యాన్ తిరిగాయి.

సాలూరలో రేపు మహాలక్ష్మి పండగ

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలో మహాలక్ష్మి మాతా పండగను ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పోలీస్ పటేల్ వెంకట్ పటేల్ శుక్రవారం తెలిపారు. శనివారం సాయంత్రం నుంచి ప్రారంభమయ్యే పండగ ఆదివారం మధ్యాహ్నం వరకు కొనసాగనుందని తెలిపారు. పండగ నియమాల ప్రకారం శుక్రవారం ముడుపులు కట్టి, పండగ తంతు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి, పోచమ్మ ఆలయాలను గ్రామస్థులు రంగులు వేసి శుభ్రం చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ



ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని ఆవలగావ్ గ్రామంలో గల దళితుల కోసం ఎస్సీ కమ్యూనిటీ హాల్ 5 లక్షల నిధులతో నిర్మించడానికి శుక్రవారం సర్పంచ్ శాంతేశ్వర్, ఎంపిటిసి సభ్యులు బోండ్ల వార్ సాయిలు ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మయాట్లాడారు. దళితుల అభ్యున్నతి కోసం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే హనుమంతు షిండే కృషితో ఐదు లక్షల నిధులు మంజూరు అయినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగనాథ్, దళితులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్ని కాంగ్రెస్ మండల అధ్యక్షునికి సన్మానం



కులకర్ణి సురేష్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-వర్ని

వర్ని కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా కులకర్ణి సురేష్ బాబాను ఏకగ్రీవంగా ఎన్నుకొన్న సందర్భంగా రుద్రూర్ సర్పంచ్ ఇందూరు చంద్రశేఖర్ శుక్రవారం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా బాధ్యత అప్పగించిన జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి మండలంలో సైనికునిగా పని చేస్తానని, రాబోయే ఎన్నికలలో బాన్సువాడ నియోజకవర్గంలో పార్టీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇందూర్ కార్తీక్, కె.అశోక్, గంగప్ప, హనుమంతరావు, గున్నం వాసు తదితరులు పాల్గొన్నారు.

నేడు పోడు పట్టాలు పంపిణీ

నవతెలంగాణ-గాంధారి/రాజంపేట్

మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్లో పోడుభూములను ఎమ్మెల్యే జాజాల సురేందర్ చేతుల మీదుగా శనివారం పంపిణీ చేయనున్నట్టు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు కొండాపూర్‌కు ఎమ్మెల్యే రాక..

రాజంపేట్ : మండలంలోని కొండాపూర్ గ్రామానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ శనివారం రానున్నట్టు ఎంపీడీవో బాలకిషన్ శుక్రవారం తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట్ మండలంలో గల గ్రామాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి చెక్కులను, పోడు భూముల పట్టాలను అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన సూచించారు.

10 నుంచి రేషన్ బియ్యం పంపిణీ

- డీఎస్ఓ పద్మ



నవతెలంగాణ-తాడ్వాయి

ఆహారభద్రత కార్డులో పేరున్న ఒక వ్యక్తికి ఆరు కిలోల బియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా జులై 10వ తేదీ నుంచి పంపిణీ చేస్తుందని జిల్లా సివిల్ సప్లయ్ అధికారిని పద్మ శుక్రవారం తెలిపారు. రేషన్ డీలర్లు బియ్యం అర్హత గల లబ్దిదారులకు ఉచితంగా పంపిణీ చేయాలని ఆమె కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

దుర్కిలో ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-నసురుల్లాబాద్/వర్ని

మండలంలోని దుర్కి గ్రామంలో బోనాల పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి కొత్త కుండలో నైవేద్యం తయారు చేసి సమర్పించారు. సాయంత్రం గ్రామంలోని మహిళలు తలపై బోనాలను పెట్టుకొని ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకొని అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలు సమర్పించారు. సొసైటీ చైర్మన్ డివిటీ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ శ్యామల శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యుడు డాక్టర్ నారాయణ బోనాలను ప్రారంభించారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోహన్, ఉప సర్పంచ్ ఖదీర్, రాకేష్, మహేష్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దుర్కిలో బోనాల ఊరేగింపు



చందూర్‌లో వేడుకలు

చందూర్‌లో గ్రామ దేవతలకు జాలాభిషేకం..

వర్ని(చందూర్) : మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దక్షిణ గోదావరి జలాలతో వర్షాలు పడాలని శుక్రవారం అన్ని ప్రధాన ఆలయాలల్లో దేవతలకు 108 బిందెలతో జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్లం సాయరెడ్డి, ఎంపీపీ లావణ్య రాంరెడ్డి, జెడ్పిటిసి అంబర్ సింగ్, వైస్ ఎంపీపీ దశగౌడ్, రెడ్డి సంఘం అధ్యక్షుడు అచ్చన్నగారి రమేష్‌రెడ్డి, సంఘం సభ్యులు కల్లూరి రాంరెడ్డి, కొత్తోల్ల సాయిరెడ్డి, మాదరపు రాంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కుమ్మరి బాబు, కుమ్మరి గంగారాం, పంచాయతీ వార్డు సభ్యులు మొస్రా పోశెట్టి, ఫారూఖ్, ఏనుగు సాయిలు, వడ్ల గౌరా బాయి దాత్రది, యాదవ సంఘం పెద్దలు పాల్దే భూమన్న, గుర్ల సంగన్న, శ్యాంసుందర్, గుర్ల మల్లయ్య, బోయి సంఘం అధ్యక్షుడు మోస్రా పోశెట్టి, మోస్రా సాయిలు, గంగారాం, పోశాబోయి, మక్కా బోయి, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-విలేకరుల బృందం


కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త సమ్మె రెండో రోజుకు చేరింది.

వర్ని(రుద్రూర్) : రుద్రూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ సందర్శించి మాట్లాడారు. జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26000 చెల్లించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించి పది లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. సమ్మెలో యూనియన్ నాయకులు రాజు, కృష్ణ, శంకర్ నాగయ్య, సాయవ్వ, లింగమ్మ, సావిత్రి, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి : మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపానగల ధర్నా చౌక్ వద్ద తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం జేఏసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు, సిబ్బంది నిరవధిక సమ్మె కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జేఏసీ కన్వీనర్ జంగం గంగాధర్ మాట్లాడారు. జీపీ సిబ్బంది కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వమే పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51ను సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మెలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం జేఏసీ నాయకులు కుంట సంతోష్, కార్మిక సంఘం జిల్లా నాయకులు ఏశాల గంగాధర్, గరిగింట్ల శ్రీనివాస్, ప్రవీణ్, లింగం, పద్మ, గంగరాజు, ఎడపల్లి మండల బిల్ కలెక్టర్ యూనియన్ అధ్యక్షులు రాజు, పద్మావతి సుప్పాల తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మెకు సర్పంచ్ సంఘీభావం..

బిచ్కుంద : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మెకు బిచ్కుంద మండలంలోని శాంతాపూర్ సర్పంచ్ వెంకట్‌రెడ్డి తమ మద్దతు తెలియజేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల వర్గాల నుంచి వచ్చిన కార్మికులు పేద కుటుంబాలకు చెందిన వారు కావడం రాష్ట్ర ప్రభుత్వం వీరి నాయకత్వాన్ని పిలిచి వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి వెంట బి.సాయిలు, రూప్‌సింగ్, సుశీల భాయ్, సీహెచ్ సాయిలు, జీపీ కార్మిక సంఘం నాయకులు ఉన్నారు.



రుద్రూర్‌లో నిరవధిక సమ్మెలో జీపీ కార్మికులు

జీపీ కార్మికులకు మద్దతు..

మద్నూర్ : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మెకు ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకుడు బాలు యాదవ్ మాట్లాడుతూ.. గ్రామానికి వెన్నుముక అయిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మరోతి కర్రేవార్, కొలవార్ పండరి, మరోతి గడ్డంవార్, రాజు గడ్డంవార్, లక్ష్మణ్ గాడ్డంవార్, మరోతి, గంగారాం తదితరులు యువకులు పాల్గొన్నారు.

హత్ సే హత్ జోడో కార్యక్రమం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-రాజంపేట్

మండల కేంద్రంలో శనివారం నిర్వహించనున్న హత్ సే హత్ జోడో కార్యక్రమం విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు అంకం కృష్ణారావు శుక్రవారం పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ మండలంలోని ప్రతి గడపగడపకూ షబ్బీర్ అలీ పర్యటన ఉంటుందని, అనంతరం చౌరస్తాలో జెండావిష్కరణ అనంతరం పబ్లిక్ మీటింగ్ సాయంత్రం నాలుగు గంటలకు బస్టాండ్ ఆవరణంలో ఉంటుందని ఆయన తెలిపారు. నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

నూతన పెన్షన్ దారులకు పింఛన్ల అందజేత



పింఛన్ అందజేస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన 16 మందికి పింఛన్‌లను అందజేసినట్టు సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అనిల్, అగ్గు నారాయణ, సాయాగౌడ్, మధు, బిల్ కలెక్టర్ చారి తదితరులు పాల్గొన్నారు.

వర్షంలో సైతం నిరవధిక సమ్మె

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో కొనసాగుతున్న రైతుల నిరవధిక సమ్మె శుక్రవారం పదవ రోజుకు చేరుకుంది. తమ గ్రామంలోని బందల రోడ్డు, మాచాపురం రోడ్డు, దూపల్లి ఎక్స్‌రోడ్ల మరమ్మతులు జరిపించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వర్షం పడుతున్నప్పటికీ దీక్షలో కూర్చుని తమ నిరసనను తెలియజేశారు.

మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని భూంపల్లి గ్రామంలో శుక్రవారం ఇంటింటికి 6 మొక్కలు సర్పంచ్ సంబు లలిత బాయ్ శుక్రవారం పంపిణీ చేశారు. హరితహారంలో భాగంగా మొక్కలు పంపిణీ చేసినట్టు వివరించారు.

10 నుంచి మధ్యాహ్న భోజనం బంద్

- టోకెన్ సమ్మె చేపడుతున్నాం
- మధ్యాహ్న భోజన కార్మికులు
- అధికారులకు సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-వర్ని/నసురుల్లాబాద్

మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం పెంచిన మూడువేల వేతనం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో 10,11,12 మూడు రోజులపాటు మధ్యాహ్న భోజనం బంద్ చేసి టోకెన్ సమ్మె చేపడుతున్నామని కార్మికులు తెలిపారు. శుక్రవారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ స్వర్ణ కుమారికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడారు. బకాయి బిల్లును చెల్లించాలని, కార్మికులకు కాటన్ దుస్తులు ఇవ్వాలని, తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సమ్మె చేపట్టనున్నామని



వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

కార్యక్రమంలో ముంతాజ్, ఫర్హాన, షాహీన్ తదితరులు పాల్గొన్నారు

బాన్సువాడలో మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా..

నసురుల్లాబాద్ (బాన్సువాడ) : మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనం, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం బాన్సువాడ ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రెవెన్యూ డివిజన్ పరిపాలన అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావలసిన పాత బకాయి బిల్లును వెంటనే చెల్లించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.3వేలు గౌరవ వేతనం చెల్లిస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

వంట కార్మికులకు బిల్లులను ప్రతి నెల 5వ తేదీలోపు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వమే వంట సామాగ్రి, నిత్యావసర సరుకులను సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం అక్కడ వంట కార్మికులకు రోజుకు రూ.600 చెల్లిస్తున్నట్టుగా ఇక్కడ తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలని వారు సూచించారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుకూలంగా కోడిగుడ్డు, గ్యాస్ ఇతర నిత్యావసర వస్తువుల ధరలకు అనుకూలంగా మెస్ ఛార్జీలు పెంచి చెల్లించాలన్నారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నీలాబాయి, ముస్తఫా, బాల్రాజ్, శ్రీనివాస్, లలిత, సరిత, రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పిడిఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చీఫ్ వార్డెన్ మహేందర్ రెడ్డి కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. టీయూ పిడిఎస్‌యూ ప్రధాన కార్యదర్శి జయంతి మాట్లాడుతూ యూనివర్సిటీకి మంజూరైన బాలికల హాస్టల్ నిర్మాణం త్వరగా ప్రారంభించాలని, గర్ల్స్ హాస్టల్ కు మరో కేర్ టేకర్ ను నియమించాలని, హాస్టల్ లో విద్యార్థులకు స్టడీ టేబుల్స్, కుర్చీలు తీసుకురావాలని, వైఫై సౌకర్యం కల్పించాలని, నాణ్యమైన భోజనం అందించాలని, హాస్టల్ పరిసర ప్రాంతాలను శుభ్రపరచాలని వినతి పత్రం లో కోరారు. కార్యక్రమంలో పిడిఎస్ యూ ఉపాధ్యక్షుడు శివ సాయి, నాయకులు అక్షయ్, రవీందర్ పాల్గొన్నారు.

యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ హాజరయ్యారు. యూనివర్సిటీ అధ్యక్షుడుగా శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా సంపత్, కార్యదర్శిగా యాదగిరి, సభ్యులుగా మణికంఠ, శ్రీకాంత్, నరేష్ ,చంద్రశేఖర్, నారాయణ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, ఛత్రపతి శివాజీ, అంబేద్కర్ లాంటి బహుజన మహాత్ముల అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక న్యాయం, సామాజిక స్వతంత్రం కోసం నిరంతరం పోరాడుతామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుకు ఆర్థిక సాయం అందజేసిన రాకేష్ రెడ్డి ఫౌండేషన్



ఆర్థికసాయం అందజేస్తున్న పైడి సుచరితరెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ కేంద్రానికి చెందిన జర్నలిస్టు తిరుపతికి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ వారు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రముఖ దినపత్రికలో జర్నలిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన అనారోగ్యంతో నిజామాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న రాకేష్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ పైడి సుచరిత రెడ్డి శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి తక్షణ సహాయంగా 10వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా సుచరిత రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జరిగే అన్యాయాలను అడిగే హక్కు కేవలం జర్నలిస్ట్‌కు మాత్రమే ఉంది అలాంటి జర్నలిస్టులకు ఎల్లవేళలా రాకేష్ రెడ్డి ఫౌండేషన్ అందుబాటులో ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో సంతోష్ రెడ్డి, సురేష్ రెడ్డి, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు నరేందర్

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలోగల కస్తూర్బా గాంధీ బాలికల స్కూల్లో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్య ఉందని అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడం సరైంది కాదని వారన్నారు. వర్షాలకు గ్రౌండ్ చెరువును తలపించేలా నిండిపోయిందని తెలిపారు. సమస్యలు పరిష్కరించకుంటే విద్యార్థులతో ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పి డి ఎస్ యు, ఏరియా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఎల్.అనిల్, డి.నిఖిల్, నాయకులు మహేష్, సాయి కృష్ణ, సిద్దు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

వరద కాలువలో మహిళ మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మోర్తాడ్

మండలం దొనకల్ వరద కలవ సమీపంలో గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై ముత్యంరాజ్ శుక్రవారం తెలిపారు. వరద కాలువలో మృతి దేహం కనిపించడంతో స్థానికులు ఇచ్చిన సంవత్సరం మేరకు మృత దేహాన్ని వరద కాలువ నుండి తీసి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం ఆర్మూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. సుమారు 35 సంవత్సరాల మహిళ మృత దేహం లభ్యమైనట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా మిస్సింగ్ అయినట్టు ఉంటే 8712659867 నెంబర్‌కు సంప్రదించాలని చెప్పారు.

గోల్డ్ మెడల్ విద్యార్థికి క్యాష్ ప్రైజ్ అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

గోవాలో జరిగిన అండర్ 17 రెజ్లింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన భాను ప్రసాద్‌కి పట్టణంలో శుక్రవారం రాకేష్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ సుచరిత రెడ్డి సన్మానించి 10వేల రూపాయలు క్యాష్ ప్రైజ్ అందజేశారు. కార్యక్రమంలో తిరుపతి, సంతోష్ రెడ్డి ,సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా



వినతిపత్రం అదజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-సిరికొండ

తెలంగాణ మధ్యాహ్న భోజనపథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఈఓ కి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మీ,జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ .... మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10, 11 ,12 తేదీలలో సమ్మె నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యాహ్న భోజన కార్మికులకు 3000 రూపాయలను చెల్లిస్తామని ప్రకటించిన హామీ అమలు కాలేదని అన్నారు. కొత్త మెనూ అమలు పేరుతో హెడ్మాస్టర్లు, మధ్యాహ్న భోజన కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్చంద సంస్థలకు అప్పజెప్పి, మధ్యాహ్న భోజన కార్మికుల ఉపాధిని దెబ్బతీసే చర్యలకు పాల్పడుతుందని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి స్వప్న, సిఐటియు మండల కార్యదర్శి మల్యాల సుమన్, శంకర్, నాయకులు రాజన్న, రమ, సుమ, గంగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇటీవల సూరత్ కోర్టు పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించిన సందర్భంగా రాహుల్ గాంధీ గుజరాత్ హైకోర్టులో స్టే కోరుతూ పిటిషన్ పెట్టుకుంటే దానిని గుజరాత్ హైకోర్టు విచారణ జరపకుండానే కొట్టివేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం నిజామాబాద్ రైల్వే స్టేషన్ చౌరస్తా వద్ద నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు, పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్బిన్ హందాన్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. పిటిషన్‌పై విచారణ జరపకుండానే కొట్టివేయడం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేయడమే అవుతుందని పిసిసి ఉపాధ్యక్షులు తాహేర్ బిన్ హమ్దాన్ అన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబూద్ బిన్ హమ్దన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రత్నాకర్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, పీసీసీ కార్యదర్శి రాంభూపాల్ ,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దయాకర్ గౌడ్ ,నగర మైనారిటీ అధ్యక్షులు ఏజాజ్, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం, తదితరులు పాల్గొన్నారు.

67 ద్విచక్ర వాహనాలు, 24 ఆటోలు స్వాధీనం

- బిలాల్‌నగర్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని టౌన్ 6 పీఎస్ పరిధిలో బిలాల్ నగర్ కాలనీలో (జన్నేపల్లి ఎక్స్‌రోడ్డు) అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎమ్. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం కమ్యూనిటి కాన్టాక్ట్ ప్రోగ్రామ్ కార్యాక్రమం నిర్వహించారు. నేరాల నియంత్రణలో భాగంగా ముందు జాగ్రత్తగా దాదాపు వంద మంది పోలీస్ సిబ్బందితో ప్రతి వాహనాదారుల వాహన డాక్యూమెంట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటికాగితాలు, నెంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలు 67, ఆటోలు 24 స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంటు



సమవేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కిరణ్ కుమార్

కమిషనర్ ఆఫ్ పోలీస్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలతో సత్సంబంధాల కోసం ఈ కమ్యూనిటి కాన్టాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, వాహనాల పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని, సైబర్ క్రైమ్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, సైబర్ నేరాలు చేసే వారి ఉచ్చులో పడకూడదని తెలిపారు. ఎలాంటి పరిచయం లేని వారు ఆన్లైన్ ద్వారా మన సమాచారం అడిగినట్లయితే ఎవ్వరికి ఇవ్వరాదని, పిల్లలకు ఫోన్లు ఇవ్వరాదని, బ్యాంక్ నుండి మాట్లాడుతున్నామని సమాచారం అడిగిన ఎవ్వరికి ఇవ్వరాదని, లక్కీడ్రా పేరుతో ఎవ్వరికి డబ్బులు ఇవ్వరాదని చెప్పారు. ఆన్‌లైన్ మోసానికి గురైతే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని లేదా డయల్ 100 లేదా 1930 కు సంప్రదించాలని, పరిచయం లేని వారికి ఇల్లు కిరాయి ఇవ్వవద్దని, వారి పూర్తి సమాచారం తెలుసుకుని ఇవ్వాలని అన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి ముందుకురావాలని తెలిపారు. సిఐలు, ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ మహిళా పోలీస్, మహిళా హోమ్ గార్డులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధమైన కస్తూర్బా పాఠశాల భవనం

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి 3 కోట్ల 35 లక్షల రూపాయల నిధులతో శంఖుస్థాపన చేసిన కస్తూర్బా బాలికల పాఠశాల భవనం అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం అయ్యింది. ఇప్పుడున్న అద్దె భవనం నుండి సొంత భవనానికి పాఠశాల వెళ్ళనుండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయినులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినుల తల్లిదండ్రులు మాట్లాడుతూ... అద్దె భవనం నుండి సొంత భవనానికి వెళ్తుండడం సంతోషాన్ని కలిగిస్తుందని, నూతన భవనం విశాలంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో, అన్ని వసతులతో నిర్మించబడిందని అన్నారు. ఈ పాఠశాల అద్దె భవనంలో ప్రస్తుతం 10 వతరగతి వరకు కొనసాగుతుండగా నూతన భవనంలో ఇంటర్మీడియట్ వరకు గదులను నిర్మించినట్లు తెలుస్తుంది.



సిద్ధమైన కస్తూర్బా భవనం

వర్గీకరణపై నిర్లక్ష్యం చేస్తున్న బీజేపీ పతనం తప్పదు

- ఎంఆర్‌పీఎస్

నవతెలంగాణ-కంఠేశ్వర్

మాదిగల ఆగ్రహం తీవ్ర రూపం దాల్చకముందే బీజేపీ ప్రభుత్వం వర్గీకరణ చేయాలని, మాదిగల ఆకాంక్ష ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న బిజెపి పార్టీకి పతనం తప్పదని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి గంధమాల నాగభూషణం డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బోర్గం (పి) చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంఛార్జి గంధమాల నాగభూషణం మాదిగ మాట్లాడుతూ.. ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్ల విధానంవల్ల మాదిగలు విద్య, ఉద్యోగాలు, సాంఘిక సంక్షేమ రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. 2000-04 వరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు జరగడంవల్ల మాదిగ, మాదిగ ఉపకులాల జీవితాల్లో వెలుగులు నింపిందని, విద్య, సాంఘిక సంక్షేమ రంగాల్లో మాదిగలకు లబ్దిజరిగిందని పేర్కొన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.100 రోజుల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేస్తాం అని చెప్పి 9 ఏళ్లు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం తగదని మండిపడ్డారు. హామీని నెరవేర్చని పక్షంలో బీజేపీ పార్టీ కేంద్రంలో రాష్ట్రంలో కనుమరుగుకావడం ఖాయమని హెచ్చరించారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ కన్వీనర్ చేపూరి శ్యామ్ మాదిగ, మోపల్ మండల ఇంఛార్జి మనోహర్ మాదిగ,గ్రామ అధ్యక్షులు సాయులు మాదిగ, నిజామాబాద్ టౌన్ ఇంఛార్జి యదశి రాములు మాదిగ, మహిళ నాయకురాలు యమున మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి టీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ నాయకత్వంలోగల ఎమ్మార్పీఎస్ టీఎస్ కోర్ కమిటీ సభ్యులు రేణుకుంట నాంపల్లి స్థానిక ఎల్లమ్మ గుట్టలో ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ం జెండా ఆవిష్కరించారు. మాదిగ మాదిగ ఉపకులాలు ఐక్యంగా ఉండి వర్గీకరణ జరిగే వరకు పోరాటంలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ సల్లూరి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు గుండారం మోహన్ జిల్లా అధ్యక్షురాలు లతా సీనియర్ నాయకులు గాజుల రామచంద్ర సాయిబాబా పద్మ లక్ష్మీసంపత్ శివ శంకర్ ఎమ్మార్పీఎస్ టిఎస్ నాయకులు పాల్గొన్నారు.

మామిడిపల్లిలో ఫ్రైడే డ్రై డే

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలోని యోగేశ్వర కాలనీలో శుక్రవారం ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సాయి మాట్లాడుతూ ఖాళీ స్థలాలలో నీటి నిల్వలు ఏర్పడి దోమ లార్వా వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియా వంటి వ్యాధులను వస్తాయన్నారు. ఇంటిపరిసరాల్లో పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, పాత డబ్బాలు, కూలర్లు పాత వస్తువులను ఉంచుకోవద్దన్నారు. వారానికి ఒక్కసారి ఫ్రైడే ను డ్రైడేగా పాటించాలని సూచించారు. కూలర్లు, పాత టైర్లు, రోలు వంటి వాటిలో ఉన్న డెంగ్యూ లార్వాలను తొలగించారు. గోవింద్ పెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ మానస పెర్కిట్ ,మామిడిపల్లి, గోవింద్ పేట్ గ్రామంలో పర్యటించి పర్యవేక్షించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రవీందర్, ఆరోగ్య కార్యకర్త జక్కుల మోహన్, శ్యామల, ఆశా కార్యకర్తలు నవ్య రమ శిరీష సుభద్ర మమత అరుణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-ఆర్మూర్

కాంగ్రెస్ నాయకులు కోలా వెంకటేష్ అధ్యక్షతన నూతనంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించబడ్డ సాయిబాబా గౌడ్‌ను శుక్రవారం పట్టణ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. పట్టణానికి చెందిన 1,14,15,28,18 చెందిన గణేష్, మహమ్మద్ సోహైల్, అలీమ్, శ్రీహరి, మాజీద్ తమ అనుచరులతో కలిసి వందకు పైగా యువకులతో సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ నాయకులు బాబాఖాన్, మీర్ మాజీద్, రవికాంత్ రెడ్డి, మహమూద్ అలీ, జిమ్మి, రవి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందేశాన్ని యువతకు చెర వేయాలని వారన్నారు. కార్యక్రమంలో నాయకులు మహమూద్ అలీ, బాబా ఖాన్, మీర్ మాజీద్, రవికాంత్ రెడ్డి, జిమ్మి రవి, అజ్జు, వసీమ్, బట్టు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఛలో వరంగల్ విజయ సంకల్ప సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ముప్కాల్

ఛలో వరంగల్ విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డమంకర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. వరంగల్ సభకు ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్నారని మండలం నుంచి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు ముస్కు నర్సయ్య, చిల్క దినేష్, గడ్డం సంతోష్ రెడ్డి, మెడికల్ విక్రమ్, మ్యాక నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

హసకొత్తూర్‌లో ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హసకొత్తూర్ గ్రామంలో శుక్రవారం విజేత యువజన కళా సంఘం భవనం వద్ద జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి చెందిన సంఘం నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆరోగ్య శిబిరంలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ రామ్‌చందర్‌రెడ్డి 26 మందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ రాజేశ్వర్ మాట్లాడుతూ..



వైద్యపరీక్షలు చేయించుకుంటున్న గ్రామస్తులు

డాక్టర్ రామ్‌చందర్ రెడ్డి సహృదయంతో గ్రామానికి వచ్చి ఉచితంగా క్యాంపు నిర్వహించినందుకు వారికి, వారి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డాక్టర్ రామ్ చందర్ రెడ్డితోపాటు సిబ్బందిని సన్మానించి, మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వసంత్ నాయక్, బుఖ్య మోహన్ నాయక్, మేడపు రమేష్, ఆర్. మురళి, కిషన్ గౌడ్, మహేష్, రాజారామ్, భాస్కర్, లక్ష్మీనారాయణ, గంగారం, రమేష్, వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, వార్డు సభ్యులు సుమలత, నవీన్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) నిజామాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఈఓకు సమ్మె నోటీసును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగంగాధర్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10, 11, 12న రాష్ట్రవ్యాప్తంగా టోకెన్ సమ్మెను నిర్వహించనున్నట్టు తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు 3000 రూపాయలను చెల్లిస్తామని ప్రకటించిన హామీ అమలు కాలేదని అన్నారు. జిల్లాలో 8 కోట్లకు పైగా పెండింగ్ బిల్లులు ఉన్నాయని, కొత్త మెనూ అమలు పేరుతో హెడ్మాస్టర్లు మధ్యాహ్న భోజన కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పి మధ్యాహ్న భోజన కార్మికుల ఉపాధిని దెబ్బతీసే చర్యలకు పాల్పడుతుందని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సురేందర్ రెడ్డి, శేఖర్, నాగలక్ష్మి, భూలక్ష్మి, మెహమూధ, సుజాత, , స్వప్న, పర్వమ్మ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న కార్మికులు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా మగ్గిడి ముత్యం రెడ్డి



ముత్యంరెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా మగ్గిడి ముత్యం రెడ్డి (రెంజర్ల)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. శుక్రవారం మండలంలోని రెంజర్ల గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యం రెడ్డికి పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చిన్నారెడ్డి, గంగారెడ్డి, కిసాన్ కేత్ మండల అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, జైడి రవి, ఏట్టం మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షునిగా ఈరంటి లింగం నియామకం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షునిగా ఈరంటీ లింగంను నియమిస్తూ మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ఆర్డర్ కాపీని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీలకు చేసిన అభివృద్ధి పనులను వివరించాలని తెలిపారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి పనుల గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం వివరించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ,పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హమ్దాన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు, రూరల్ ఇన్చార్జి భూపతిరెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప గంగారెడ్డి, జిల్లా మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, ఎడపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పులి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంతిరెడ్డి రాజారెడ్డి పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి విద్యామందిర్ విద్యార్థి నవోదయకు ఎంపిక

నవతెలంగాణ-భీంగల్

పట్టణకేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యామందిర్ పాఠశాలకు చెందిన భీమ్ జయవర్ధన్ జవహర్ నవోదయకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రవి కుమార్ శుక్రవారం తెలిపారు.



నవోదయకు ఎంపికైన భీమ్ జయవర్ధన్

ఈసందర్భంగా పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ బసంత్ రెడ్డి ఉపాధ్యాయులు కలిసి విద్యార్థిని సన్మానించారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు ఏవో నర్సరెడ్డి , ఉపాధ్యాయులు రవి కుమార్ తదితరులున్నారు.